# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

శనివారం 21 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 21, 2023

MAHABUBABAD

పేజీలు : 12
PAGES




- భట్టుపల్లిలో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ అధినేత..
- ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే అరూరి రమేశ్
- పెద్దసంఖ్యలో ప్రజలు తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపు
- గులాబీ శ్రేణుల్లో జోష్
- ఊపందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

IV

# 27న సీఎం కేసీఆర్ రాక

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఈనెల 27న వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్నారు. ఈ మేరకు సభా స్థలాన్ని ఎమ్మెల్యే అరూరి రమేశ్ శుక్రవారం పరిశీలించారు. కాజీపేట-ఉర్సు బైపాస్ రోడ్డులోని భట్టుపల్లిలో సభ నిర్వహణకు పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నారు. ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండడంతో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో రెండో సారి సభకు జననేత వస్తుండడంతో గులాబీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. మరోవైపు ప్రచారంలో బీఆర్ఎస్ జోరు పెంచింది. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు పోతున్నది.

- వరంగల్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ భట్టుపల్లిలో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్



పెద్దమదూరులో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

# వైభవంగా సద్దుల బతుకమ్మ

- పెదమదూరు, ధర్మగడ్డతండాలో రెండు రోజుల ముందే వేడుకలు
- ఉత్సాహంగా ఆడిపాడిన ఆడబిడ్డలు
- అతిథిగా హాజరైన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- తెలంగాణ సంస్కృతిని పరిరక్షించుకోవాలని పిలుపు

8లో

అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో జిల్లాలో అధికారులు నిఘా పెంచారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన వెంటనే జిల్లాలో 10 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని క్షణ్ణంగా తనిఖీ చేసి పంపిస్తున్నారు. అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని సీజ్ చేయడంతోపాటు అది ఏ వైన్స్ నుంచి తీసుకొస్తున్నారో గుర్తించి కేసు నమోదు చేస్తున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50వేలకు మించి నగదుతోపాటు ఇతర వస్తువులను పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నారు.

-మహబూబాబాద్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ)

# పెరిగిన నిఘా

**అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ముమ్మరంగా తనిఖీలు**

- జిల్లాలో 10చోట్ల చెక్ పోస్టులు, నోటిఫికేషన్ వచ్చిన వెంటనే మరో రెండు..
- ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా చెక్ చేస్తున్న పోలీసులు

2



డోర్నకల్ పట్టణంలో ఎస్సీ, బీసీ కాలనీ చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

## పేదలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

- మూడో సారి అధికారంలోకి రావడం ఖాయం
- వచ్చేనెల ఒకటిన ఇల్లందులో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ
- కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలి
- ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్
- బయ్యారం సన్నాహక సమావేశంలో పార్టీ శ్రేణులకు పిలుపు

8లో

తెలంగాణలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జనరంజక పాలన కొనసాగుతున్నదని, మూడోసారి బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ స్పష్టం చేశారు. వచ్చే నెల ఒకటిన ఇల్లందులో జరిగే సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ విజయవంతం కోసం శుక్రవారం ఆమె బయ్యారం మండలకేంద్రంలో రామచంద్రస్వామి ఫంక్షన్ హాల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సహకారంతో రూ.1800 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. సీతారామ ప్రాజెక్టును నిర్మించి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేశామన్నారు. సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభకు వేలాదిగా పార్టీశ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

-బయ్యారం, అక్టోబర్ 20

# సీఎం కేసీఆర్‌తోనే జనరంజక పాలన



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియానాయక్